ఈనాడు
epaper.eenadu.net

# డ్రోన్ సాంకేతికతతో ఉపాధి అవకాశాలు



విద్యార్థులకు ధ్రువపత్రాల అందజేత

డెంకాడ, న్యూస్‌టుడే: లెండి ఇంజినీరింగ్ కళాశాలలో మెకానికల్ విభాగం ఆధ్వర్యంలో ఎన్ఐటీ రవుర్కెలా సహకారంతో డ్రోన్ టెక్నాలజీపై నిర్వహించిన అయిదు రోజుల కార్యశాల శనివారంతో ముగిసింది. నిట్ ప్రొఫెసర్ శ్రీనివాస్ మాట్లాడుతూ 'నమో డ్రోన్ దీదీ' ద్వారా మహిళా సాధికారతకు, స్టార్టప్ రంగంలో యువత స్వయం ఉపాధి పొందేందుకు ఈ శిక్షణ బలమైన పునాది అని పేర్కొన్నారు. ప్రిన్సిపల్ వి.వి. రామారెడ్డి మాట్లాడుతూ రవుర్కెలా నిట్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థల్లో ఇంటర్న్‌షిప్ పొందేందుకు ఇది దోహదపడుతుందన్నారు. విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేశారు. వైస్ ప్రిన్సిపల్ హరిబాబు, విభాగాధిపతి సతీష్ పూజారి, తదితరులు పాల్గొన్నారు.

Date : 19/04/2026 EditionName : ANDHRA PRADESH
( VIZIANAGARAM ) PageNo : 04

# లెండి లో డ్రోన్ టెక్నాలజీ పై ఐదు రోజుల జాతీయ స్థాయి వర్క్‌షాప్



**జొన్నాడ ( భారత్ ఎక్స్ (ప్రెస్)** : లెండి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో, ఎన్.ఐ.టి రూర్కెలా సహకారంతో 'డ్రోన్ టెక్నాలజీ'పై నిర్వహించిన ఐదు రోజుల జాతీయ స్థాయి వర్క్‌షాప్ అత్యంత విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ఎన్.ఐ.టి రూర్కెలా ప్రొఫెసర్ జె. శ్రీనివాస్ కో-ఆర్డినేటర్‌గా వ్యవహరించగా, డాక్టర్ జి. అనిల్ కుమార్ మరియు మిస్టర్ ఎన్. సంతోష్ నవీన్ ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్లుగా వ్యవహరించారు. ప్రారంభోత్సవంలో ప్రిన్సిపాల్



డాక్టర్ వి.వి. రామ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి. హరి బాబు మరియు హెచ్.ఓ.డి డాక్టర్ సతీష్ పూజారి ప్రసంగిస్తూ, భారత ప్రభుత్వ ప్రతిష్టాత్మక లక్ష్యాలైన 'నమో డ్రోన్ దీదీ' వంటి పథకాల ద్వారా మహిళా సాధికారతకు, మరియు 'స్టార్టప్' రంగంలో యువత స్వయం ఉపాధి పొందేందుకు ఈ శిక్షణ ఒక బలమైన పునాది అని కొనియాడారు. ముఖ్యంగా ఎన్.ఐ.టి రూర్కెలా వంటి ప్రతిష్టాత్మక సంస్థలలో ఇంటర్న్‌షిప్ పొందేందుకు ఈ వర్క్‌షాప్ విద్యార్థులకు మార్గం సుగమం చేస్తుందని తెలిపారు. ఐదు రోజుల పాటు జరిగిన ఈ శిక్షణలో నిపుణులు డాక్టర్ పి.ఎస్. బాలాజీ, డాక్టర్ సంతోష్ కుమార్



దాస్, డాక్టర్ చికేష్ రంజన్ మరియు మిస్టర్ సుభాశిష్ భోయ్ విద్యార్థులకు ఫ్లైట్ డైనమిక్స్, 3డి ప్రింటింగ్ ద్వారా విడిభాగాల తయారీ, రిపేర్ మరియు సాఫ్ట్‌వేర్ ట్రైనింగ్‌పై అంతర్జాతీయ స్థాయి మెళకువలు నేర్పించారు. మెకానికల్, ఈ.సి.ఈ, మరియు ఈ.ఈ.ఈ విభాగాల విద్యార్థులు ఈ సాంకేతికతను అందిపుచ్చుకుని భవిష్యత్తులో దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.

విశాలాంధ్ర

# లెండిలో డ్రోన్ టెక్నాలజీపై ఐదు రోజుల జాతీయ స్థాయి వర్క్‌షాప్



విశాలాంధ్ర డెంకాడ: జొన్నాడ వద్ద లెండి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో, ఎన్.ఐ.టి రూర్కెలా సహకారంతో 'డ్రోన్ టెక్నాలజీ'పై నిర్వహించిన ఐదు రోజుల జాతీయ స్థాయి వర్క్‌షాప్ అత్యంత విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ఎన్.ఐ.టి రూర్కెలా ప్రొఫెసర్ జె. శ్రీనివాస్ కో-ఆర్డినేటర్‌గా వ్యవహరించగా, డాక్టర్ జి. అనిల్ కుమార్ మరియు మిస్టర్ ఎన్. సంతోష్ నవీన్ ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్లుగా వ్యవహరించారు. ప్రారంభోత్సవంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వి.వి. రామ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి. హరి బాబు మరియు హెచ్.ఓ.డి డాక్టర్ సతీష్ పూజారి ప్రసంగిస్తూ, భారత ప్రభుత్వ ప్రతిష్టాత్మక లక్ష్యాలైన 'నమో డ్రోన్ దీదీ' వంటి పథకాల ద్వారా మహిళా సాధికారతకు, మరియు 'స్టార్టప్' రంగంలో యువత స్వయం ఉపాధి పొందేందుకు ఈ శిక్షణ ఒక బలమైన పునాది అని కొనియాడారు. ముఖ్యంగా ఎన్.ఐ.టి రూర్కెలా వంటి ప్రతిష్టాత్మక సంస్థలలో ఇంటర్న్‌షిప్ పొందేందుకు ఈ వర్క్‌షాప్ విద్యార్థులకు మార్గం సుగమం చేస్తుందని తెలిపారు. ఐదు రోజుల పాటు జరిగిన ఈ శిక్షణలో నిపుణులు డాక్టర్ పి.ఎస్. బాలాజీ డాక్టర్ సంతోష్ కుమార్ దాస్, డాక్టర్ బికేష్ రంజన్ మరియు మిస్టర్ సుభాశిష్ భోయ్ విద్యార్థులకు ఫ్లైట్ డైనమిక్స్, 3 డి ప్రింటింగ్ ద్వారా విడిభాగాల తయారీ, రిపేర్ మరియు సాఫ్ట్‌వేర్ ట్రైనింగ్‌పై అంతర్జాతీయ స్థాయి మెళకువలు నేర్పించారు. మెకానికల్, ఈ.సి.ఈ, మరియు ఈ.ఈ.ఈ విభాగాల విద్యార్థులు ఈ సాంకేతికతను అందిపుచ్చుకుని భవిష్యత్తులో దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.

ఈనాడు
epaper.eenadu.net

# డ్రోన్ సాంకేతికతతో ఉపాధి అవకాశాలు



విద్యార్థులకు ధ్రువపత్రాల అందజేత

డెంకాడ, న్యూస్‌టుడే: లెండి ఇంజినీరింగ్ కళాశాలలో మెకానికల్ విభాగం ఆధ్వర్యంలో ఎన్ఐటీ రవుర్కెలా సహకారంతో డ్రోన్ టెక్నాలజీపై నిర్వహించిన అయిదు రోజుల కార్యశాల శనివారంతో ముగిసింది. నిట్ ప్రొఫెసర్ శ్రీనివాస్ మాట్లాడుతూ 'నమో డ్రోన్ దీదీ' ద్వారా మహిళా సాధికారతకు, స్టార్టప్ రంగంలో యువత స్వయం ఉపాధి పొందేందుకు ఈ శిక్షణ బలమైన పునాది అని పేర్కొన్నారు. ప్రిన్సిపల్ వి.వి. రామారెడ్డి మాట్లాడుతూ రవుర్కెలా నిట్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థల్లో ఇంటర్న్‌షిప్ పొందేందుకు ఇది దోహదపడుతుందన్నారు. విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేశారు. వైస్ ప్రిన్సిపల్ హరిబాబు, విభాగాధిపతి సతీష్ పూజారి, తదితరులు పాల్గొన్నారు.

Date : 19/04/2026 EditionName : ANDHRA PRADESH ( VIZIANAGARAM ) PageNo : 04

సాక్షి

# డ్రోన్ టెక్నాలజీపై వర్క్‌షాప్

**డెంకాడ:** మండల పరిధిలోని లెండి ఇంజినీరింగ్ కళాశాలలో డ్రోన్ టెక్నాలజీపై శనివారం వర్క్‌షాప్ నిర్వహించారు. డ్రోన్ ప్రయోజనాలు తద్వారా కలిగే ఉపాధితో పాటు 'నమో డ్రోన్ దీదీ' పథకం ద్వారా మహిళా సాధికారత, స్టార్టప్ రంగంలో యువత స్వయం ఉపాధి సాధించే అంశాలను ప్రిన్సిపాల్ రామారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ హరిబాబులు వివరించారు. అలాగే ఐదు రోజుల పాటు సాగిన ఈ శిక్షణలో ఫ్లైట్ డైనమిక్స్, త్రీడీ ప్రింటింగ్ ద్వారా విడిభాగాల తయారీ, రిపేర్ వంటి అంశాల్లో మెలకువలను నిపుణులు బాలాజీ, సంతోష్‌కుమార్ దాస్ తదితరులు నేర్పించారు. అనంతరం వర్క్‌షాప్‌లో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.



విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న కళాశాల సిబ్బంది